## బహుజనులు ఐక్యమైతే రాజ్యాధికారం సాధ్యమే



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 20 అక్టోబరు, 2026 | పేజీలు :06


### రూ.30 లక్షలతో భూపాలపల్లిలో
# విజయదశమి వేడుకలు







**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణ ప్రజలకు పండుగ ఉత్సాహాన్ని పంచడంతో పాటు, సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా అంబేద్కర్ స్టేడియంలో రావణాసుర వధ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేశారు. ఈ వేడుకల నిర్వహణ కోసం మున్సిపాలిటీ రూ.30 లక్షలను కేటాయించింది.

### ఘనంగా రావణాసుర వధ కార్యక్రమం

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న 30 ఫీట్ల రావణాసుర వధ కార్యక్రమం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఇందుకు అనుగుణంగా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.

### అలరించనున్న ఫోక్ సింగర్ రామ్ రాథోడ్

విజయదశమి వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించనున్నాయి. ప్రముఖ ఫోక్ సింగర్ రామ్ రాథోడ్ తన పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నారు. సంప్రదాయ విజయదశమి వేడుకలతో పాటు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు జోడీ కావడంతో పండుగ సందడి మరింత పెరగనుంది.

### హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర

ఈ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్వహిస్తున్న ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సంబంధిత ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా కేంద్రంలో విజయదశమి వేడుకలను వైభవంగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపడంతో పాటు, స్థానిక సంస్కృతీ సంప్రదాయాలకు ప్రాధాన్యత కల్పించనున్నారు. అంబేద్కర్ స్టేడియం వేదికగా నిర్వహించనున్న ఈ వేడుకల కోసం పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రావణాసుర వధ, రామ్ రాథోడ్ సంగీత ప్రదర్శనతో విజయదశమి వేడుకలు సందడిగా సాగనున్నాయి.

> అంబేద్కర్ స్టేడియంలో రావణాసుర వధ..
> సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి
> హాజరుకానున్న ఎమ్మెల్యే
> గండ్ర సత్యనారాయణ రావు
> ప్రత్యేక ఆకర్షణగా ఫోక్ సింగర్
> రామ్ రాథోడ్ ప్రదర్శన

## ప్రొటోకాల్ కాదు..
## ప్రజలకు సేవ చేయడం నేర్చుకో



మెయిన్‌లో...

## నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు




వివరాలు మెయిన్‌లో...

### మహిషాసురమర్ధినిగా
# భద్రకాళి అమ్మవారు



### వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. సోమవారం అమ్మవారిని మహిషాసురమర్థిని అవతారంలో అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరహ పురారం, బోధాయనోక్త నవరాత్రి కల్పం ప్రకారం అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం వసంతోత్సవం, చతురంత సేవ, సాయంత్రం సర్వభూపాల వాహన సేవను వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ఉదయం నవరాత్రి మహోత్సవాల పూర్ణాహుతి నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు గోవా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ రాణే, దేవ్యా రాణే, ఎంఎల్‌ఏ ఐశ్వర్య రాణే, అరుంధతి రాణేతో పాటు కరీంనగర్‌కు చెందిన యాదా సత్యదీప్ ప్రవళిక దంపతులు, యాదా రూహి ఉభయదాతులగా వ్యవహరించారు. సోమవారం అమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి దర్శించుకున్నారు. పూజల అనంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం అందించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, గాదె శ్రవణ్‌కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, చిదర అంజనీదేవి, కల్లూరి పవన్‌కుమార్, కారెంగుల సురేష్ బాబు, మాడిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ లింగయ్యను సన్మానించిన కురుమ కులస్తులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు మండలం పెంచికల పేట పిఏసిఎస్ చైర్మన్‌గా ఎగితే లింగయ్య నామినేటెడ్ ద్వారా ప్రభుత్వం ఎన్నుకుంది. ఎగితే లింగయ్య చైర్మన్‌గా ఎన్నుకున్న సందర్భం పురస్కరించుకొని కుల బాంధవులైనటువంటి కురుమ కులస్తులు చైర్మన్ ఎగితే లింగయ్యను సన్మానించడం జరిగినది. సంక్షేమ సంఘం హనుమకొండ అధ్యక్షులు ప్రభాకర్, సంఘ సభ్యులు బాలరాజ్ మంగ రాజన్న మంగ ప్రవీణ్ పెంచికలపేట కుల పెద్ద కుండే సాంబయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం / వేలేరు:** దసరా పండుగను మండల ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని వేలేరు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రజలు, ముఖ్యంగా యువత సంయమనం పాటించాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం వంటివి చేయరాదన్నారు. పాత కక్షలు, రాజకీయ విభేదాలు, వర్గ విభేదాల కారణంగా గొడవలకు దిగకుండా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా గొడవలు, కొట్లాటలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు అవసరమైన బైండోవర్ చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా కూడికల విజేందర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణ కాంగ్రెస్ నాయకుడు కూడికల విజేందర్ జన్మదిన సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సొసైటీ డైరెక్టర్ కేవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రాచకొండ రఘు, మెట్టు నర్సింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, చల్లా పాపిరెడ్డి, కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, వజ్రాల వెంకట్‌రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, మహ్మద్ అన్వర్, మేరుగు విజయ్, గంధం సుధాకర్, కూడికల శ్రీనివాస్, తదితరులు పాల్గొని విజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. రావణాసురుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ విజయదశమి పండుగను జరుపుకోవడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడును విడనాడి మంచిని ఆచరించాలని, పరస్పర ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదర భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తూ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధిస్తూ కుటుంబాలతో సుఖసంతోషాలతో గడపాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఈ నెల 22వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమం (ఎల్ సీడీసీ) లో భాగంగా రూపొందించిన సమాచార, విద్యా, ప్రచార సామగ్రిను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎల్ సీడీసీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామీణ ప్రాంతాల్లో కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే ద్వారా అనుమానిత కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. సర్వేలో గుర్తించిన అనుమానిత కేసులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తక్షణమే చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రికార్డులను, వైద్య సామగ్రి నిల్వలను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, మందుల నిల్వలు, వాటి పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ అప్పయ్య సూచించారు.

## విజయాన్ని సాధించే స్ఫూర్తిని అందించే విజయదశమి

### యువత లక్ష్యసాధనకు పర్వదినం
### దిశానిర్దేశం : సామాజికవేత్త శ్రీనివాస్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విజయదశమి పర్వదినం చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో సానుకూల ఆలోచనలు, ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదలను పెంపొందించుకోవాలని సూచిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా యువత విజయదశమి స్ఫూర్తితో తమ జీవితానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా క్రమశిక్షణతో, నిరంతర శ్రమతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే అపజయాలను చూసి నిరాశ చెందకుండా, వాటిని పాఠాలుగా మలుచుకుని తిరిగి విజయానికి బాటలు వేసుకోవాలని సూచించారు. జ్ఞానం, నైపుణ్యం, మంచి ఆలోచనలు, సమయపాలన, మానవతా విలువలను అలవర్చుకుంటే యువత తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు.విజయదశమి కేవలం యువతకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఒక మంచి సందేశాన్ని అందిస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. మనలోని చెడు ఆలోచనలు, చెడు అలవాట్లు, అసూయ, ద్వేషం, నిరాశ వంటి ప్రతికూలతలను తొలగించుకుని మంచితనం, ఐక్యత, సేవాభావం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగడమే ఈ పర్వదినం అసలైన స్ఫూర్తి అని అన్నారు.ప్రతి మనిషి తనలోని ప్రతికూలతలపై విజయం సాధించి, తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని సమాజహితం కోసం పనిచేసినప్పుడే విజయదశమి స్ఫూర్తి సార్థకమవుతుందని శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజయదశమి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కుటుంబ సభ్యులతో,బంధుమిత్రులతో కలిసి విజయదశమి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మహానేత కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వేడుకున్నారు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ల జీవించాలని ఆయన ఆకాంక్షించారు.చెడు నశించిపోయి తెలంగాణ ప్రజలందరికి విజయాలు చేకూరాలని,వానలు విస్తారంగా కురిసి కరువు కాటకాలు పోయి రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఎంపీ వద్దిరాజు దుర్గామాతను ప్రార్థించారు.

## దుర్గామాత నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మున్సిపల్ కమిషనర్ వెంకన్నను కోరారు. దసరా సందర్భంగా అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మండపాల్లో తొమ్మిది రోజులుగా భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్ళి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. గతంలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసిన ప్రాంతం విగ్రహాలతో నిండిపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని రవి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలోని డికె నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ సాగర్‌లో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. చెరువులో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గజవెల్లి ప్రసాద్‌ను సన్మానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన గజవెల్లి ప్రసాద్‌ను సోమవారం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి తాళ్ళపెల్లి సంతోష్‌గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, చందు రాము యాదవ్, ఎండి యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో 21 నుంచి ఆర్థిక సమ్మిళిత శిబిరాలు

**ప్రజాపక్షం/ వరంగల్ :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఆర్థిక సమ్మిళిత పథకాల సంతృప్త స్థాయి శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించనున్నారు.ఈ శిబిరాల్లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రతా పథకాలలో నమోదు, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాల ప్రారంభం, పనిచేయని ఖాతాల పునరుద్ధరణ, ఆధార్ అనుసంధానం, రీకేవైసీ, నామినీ వివరాల నమోదు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం వంటి సేవలు అందించనున్నారు. అలాగే సైబర్, డిజిటల్ ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతా పథకాలలో నమోదు చేసుకోవడంతో పాటు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ, ఆధార్ అనుసంధానం, నామినీ వివరాల నవీకరణ తదితర సేవలను పొందాలని కోరారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు, గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం దురహంకారం

**ప్రజాపక్షం/జనగామ :** ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడం దురహంకారానికి నిదర్శనమని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వైస్ ఛైర్మన్ భూష పర్వతాలు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బాల్నె సిద్దిలింగం, పట్టణ అధ్యక్షులు సురేష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ బతుకమ్మ పండగకు వేలాది మంది తరలి వచ్చి ప్రశాంతంగా జరుపుకుంటున్న నేపథ్యంలో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కొందరితో వచ్చి పోలీసులను బెదిరిస్తూ వేదిక పైకి ఎక్కేందుకు ప్రయత్నించాడని, ప్రజా ప్రతినిధులకు వేదిక పైకి ఎక్కకుండా అడ్డుకున్నాడన్నారు. ఇది చైతన్య వంతమైన గడ్డ అని, ఇక్కడ బెదిరింపులు, అదిరింపులకు ఎవరు లొంగరన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన పండగను ప్రశాంతత లేకుండా అడ్డుకోవడం సరియైంది కాదన్నారు. కనీసం వార్డు సభ్యులుగా కూడా గెలవని, జనగామ ఓటరు కానీ ప్రశాంత్‌రెడ్డి ప్రజల ప్రతినిధులకు అడ్డుకోవడం ఎంత వరకు సరియైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్లు ఊడుగుల కిష్టయ్య, పానుగంటి సువార్త, సేవెల్లి మధు, ఎనగందుల కృష్ణ పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాయిపెల్లి యాకయ్య

**ప్రజాపక్షం/తొర్రూరు :** పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాయిపెల్లి యాకయ్య నియమితులయ్యారు. నల్గొండలో నిర్వహించిన ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన, మరిపెడ మండలం చిల్లంచర్ల పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాయిపెల్లి యాకయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్ తెలిపారు. గత 24 ఏళ్లుగా పిఆర్‌టియు సంఘంలో వివిధ హోదాల్లో పని చేసి సంఘ అభివృద్ధికి పాటుపడినందుకు గుర్తింపుగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు సుంకరి బిక్షంగౌడ్, ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల సతీశ్‌రెడ్డి, శ్రీధర్, మరిపెడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణ పనులను పూర్తి చేస్తా

ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్

పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలోని ముదిరాజ్ సంఘం నాయకులు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న తమ కుల దేవత పెద్దమ్మగుడి నిర్మాణం దాదాపు సగం పనులు అయిపోయాయని, మిగతా పనులు పూర్తి చేయించాలని శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తక్షణమే స్పందించి ఆయన మిగతా పనులు ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడి నిర్మాణ పనులు పూర్తి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాధ అశోక్, వైస్ ప్రెసిడెంట్ గొడుగు నర్సయ్య, కార్యదర్శి బోయిని రంజిత్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## 26న చలో హైదరాబాద్‌కు వేలాదిగా తరలిరండి

సిఐటియు జిల్లా కోశాధికారి

బొట్ల చక్రపాణి పిలుపు

**ప్రజాపక్షం/నడికూడ:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెంపుదల పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26 న జరిగే చలో హైదరాబాద్ (ఇందిరా పార్క్) కు కార్మికులు వేలాదిగా తరలి రావాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీలు రెండు సంవత్సరాలు గడిచిన అమలు చేయకపోవడం వేతనాలు పెంచకపోవడంతో కార్మికుల ఆశలు అడియాశయ్యాయని ఆయన అన్నారు. అసంఘటితరంగా కార్మికులైన హమాలీ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ ఉద్యోగ భద్రత ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం జరిగే చెలో హైదరాబాద్ కు జిల్లాలోని కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పల్లె రామన్న, మండల నాయకులు పోషణ పల్లి రవి,వై లక్ష్మయ్య, జి భాస్కర్, జి కుమార్, కిన్నర దేవేందర్, దుప్పటి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి ప్రతీక విజయదశమి

జిల్లా పోలీస్ కార్యాలయంలో

విజయదశమి ఆయుధ, వాహన పూజలు

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన

జిల్లా ఎస్‌పిడా.శబరీష్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ పూజలు, వాహన పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ దంపతులు కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి ధర్మానికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలు తమ లక్ష్యాలను సాధిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## సంఘటిత శక్తే దేశ రక్షణకు శ్రీరామరక్ష

విజయదశమి ఉత్సవంలో

ఆర్‌ఎస్‌ఎస్ నేత జూలపల్లి కరుణాకర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రస్తుత సమాజంలో సంఘటితశక్తే దేశ రక్షణకు శ్రీరామరక్ష అని ఆర్‌ఎస్‌ఎస్ వరంగల్ విభాగ్ సంపర్క ప్రముఖ్ జూలపల్లి కరుణాకర్ అన్నారు.ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భవానీ నగర్ ఆర్‌ఎస్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీ సిరి బ్యాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన విజయదశమి కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ నాలుగు యుగాలలోనూ ధర్మ స్థాపన జరిగిందని, సత్యయుగంలో జ్ఞాన శక్తి ద్వారా, త్రేతాయుగంలో మంత్ర శక్తి ద్వారా, ద్వాపర యుగంలో యుద్ధ ధర్మం ఆధారంగా ధర్మం నిలబెట్టబడిందని తెలిపారు.ఈ కలియుగంలో ధర్మాన్ని నిలబెట్టాలంటే 'సంఘే శక్తి కలౌయుగే' నినాదంతో, సంఘటన ద్వారా, ఐకమత్యంతో మాత్రమే చెడుపై విజయం సాధించగలమని స్పష్టం చేశారు. విజయదశమి అనగా శక్తి ఉపాసన, ఆరాధనకు ప్రతీక అని, ఏ పనైనా విజయదశమి రోజున ప్రారంభిస్తే అది దిగ్విజయంగా పూర్తవుతుందని పేర్కొన్నారు. కలియుగంలో హిందూ సమాజాన్ని ఐక్యం చేస్తూ, వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వేదికపై ఉన్న ఆయుధాలకు పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ భవాని నగర్ సంఘ చాలక్ చందుపట్ల వేణుగోపాల్ రెడ్డి, వరంగల్ మహానగర్ ఆర్‌ఎస్‌ఎస్ సహ సంఘచాలక్ డాక్టర్ సుధాకర్ రావు పాల్గొన్నారు.

## ఎల్ నినోపై కేబినెట్ సబ్ కమిటీ...సభ్యురాలిగా సీతక్క

**ప్రజాపక్షం/ములుగు:** రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించి, ముందస్తు చర్యలను సిఫారసు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ కమిటీలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో ఆర్‌టి నెంబర్ 1523 జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మ నాగేశ్వర రావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై సీతక్క ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వేసవికి ముందే నీటి సమస్యలను గుర్తించి పరిష్కరించేలా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంకుడుగుంతలు, పంట గుంతలు, ఊట కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన చర్యలను ప్రభుత్వానికి సిఫారసు చేయడం కమిటీ ప్రధాన బాధ్యతగా ఉంది.

## టేకుమట్ల మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ధరస్కరించుకొని మండల ప్రజలకు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, మేధావులు, పాత్రికేయులకు అన్ని వర్గాల ప్రజలకు జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషించిన మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయదశమి ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## మహిషాసుర మర్దని స్వరూపంలో విజయదుర్గ అమ్మవారు



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవరోజు మహిషాసుర మర్దని స్వరూపిణిగా విజయదుర్గ భక్తులకు దర్శనమిచ్చింది. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహర్నవమి వేడుకలు పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినభక్తులుపాల్గొనిపూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## దసరా వేళ.. ధరల దావానలం

సన్న గిల్లిన సామాన్యుడి బతుకు..

అప్పుల ఊబిలో పండుగ సంబరాలు!




**ప్రజాపక్షం/గూడూరు;** దసరా పండుగ వచ్చిందంటే పల్లెలు పట్టణాల్లో సందడి వెల్లివిరియాలి పిండివంటల ఘుమఘుమలు బంధువుల రాకపోకలతో ఇళ్లన్నీ కళకళలాడాలి కానీ ఈసారి మార్కెట్లో పరిస్థితి చూస్తే పేద మధ్యతరగతి వర్గాలకు ముచ్చెమటల పడుతున్నాయి.నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటుండటంతో మార్కెట్‌కు వెళ్లిన సామాన్యుడు ఏం కొనేటట్టు లేదు. ఏం తినేటట్టు లేదు అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.మొన్నటిదాకా సాగిన బతుకమ్మ సంబరాల్లో పూల ధరలు ఆకాశాన్నంటగా ఇప్పుడు దసరా నాటికి మాంసం మార్కెట్ మండిపోతోంది. పండుగ పూట దావత్ చేసుకుందామంటే గొర్రెపోతుల ధరలు రూ20.000నుంచి రూ 30.000 దాకా పలుకుతున్నాయి. అటు మటన్ చికెన్ ధరలు సైతం సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరడంతో మాంసాహార ప్రియులు బెంబేలెత్తుతున్నారు. మరోవైపు పిండి వంటలు చేసుకునేందుకు అవసరమైన సరుకుల ధరలకు రెక్కలొచ్చాయి. మార్కెట్లో సన్న బియ్యం కిలో రూ 100 దాటిపోగా క్వింటాలు ధర ఒకేసారి ఏకంగా రూ 7.000 మార్కును తాకింది పప్పు దినుసులు వంటనూనే ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి.ఇక ఏ కూరగాయ చూసినా కిలో రూ 100 కు తక్కువ పలకడం లేదు ఈ ఏడాది కాలం కలిసిరాక వర్షాలు లేక పంటలు ఎండిపోయి అన్న దాతలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఇలా ంటి విపత్కర పరిస్థితుల్లో చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా పండుగ పూట కుటుంబ సభ్యులను నిరాశ పరచలేక రైతులు కూలీలు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి మరీ సరుకులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. పండుగ పూట ఆనందగా గడపాల్సిన వేళ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసరాల ధరలను నియంత్రించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి: మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విజయదశమి, దసరా పండుగను పురస్కరించుకుని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజాసేవలో అంకితభావంతో ముందుకు సాగాలని, భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, సిరిసంపదలను తీసుకురావాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆరూరి పరామర్శ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు లింగం సాంబమూర్తి సతీమణి రమ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, అరెపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన బిక్షపతి తల్లి ఎల్లమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పరామర్శించారు. వీరి వెంట మాజీ 3వ డివిజన్ అధ్యక్షులు నేరెళ్ల రాజు, మాజీ పీఏసిఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, సీనియర్ నాయకులు ఎల్లవుల కుమార్ యాదవ్, ఇట్యాల సతీష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మంతూర్తి కుమార్, రవీందర్, కుమార్, నర్సయ్య, సురేష్, సల్డన్, జన్ను సారంగం తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని జింకురాం తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ సునీత శ్రీనివాస్ వదిన గుగులోత్ కవిత అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆమె పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు పెండ్లి మహేందర్ రెడ్డి, దుబ్బ తండా గ్రామ సర్పంచ్ గోపాల్ నాయక్, పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఇరవై ఏళ్ల క్రితం ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న విద్యార్థులంతా మరోసారి ఒక్క చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నర్సంపేటలోని శ్రీనివాస ఆదర్శ ఉన్నత పాఠశాలకు చెందిన 2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం (రీయూనియన్) అక్టోబర్ 19న పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయంగా నిర్వహించారు. చాపటర్ 2026 అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం స్నేహబంధాలకు, గురువుల పట్ల గౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు తమ గురువులను ఆత్మీయంగా పలకరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, తమ జీవితాల్లో వారు పోషించిన పాత్రను కృతజ్ఞతతో గుర్తుచేసుకున్నారు. ఇరవై ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల అనుభవాలను, తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలను, స్నేహితులతో పంచుకున్న మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. 2006 బ్యాచ్ విద్యార్థులు ఇంతకుముందు 2010, 2016 సంవత్సరాల్లోనూ సమ్మేళనాలు నిర్వహించుకోగా, తాజా సమ్మేళనం వారి మూడో కలయికగా నిలిచింది. సీనియర్ ఉపాధ్యాయులను జూనియర్ ఉపాధ్యాయులు సన్మానించడం ఈ కార్యక్రమం అప్పటి ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

### ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలోని ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలోని పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, అత్యవసర సమయాల్లో సత్వర సేవలందించడంలో పోలీస్ ఆయుధాలు, వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.

# పేదల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న

### ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్



**ప్రజాపక్షం/తొర్రూరు :** పేదల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుర్గేశ్ మాట్లాడుతూ నవాబుకు కొమ్ముకాసే భూస్వాముల పెత్తందారితనానికి, దోపిడికి, అణచివేతకు, ప్రజల మీద చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న అని అన్నారు. పెత్తందారులు, భూస్వాముల దౌర్జన్యాలు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని కొనియాడారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 22న సాయన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేశ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, జిల్లా నాయకులు కొండ వెంకన్న, శీలం సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చంద్రమూర్తి, మండల కార్యదర్శి పులి గుజ్జ మహేశ్, నాయకులు గువ్వ రాము పాల్గొన్నారు.

# రావణ దహనాన్ని నిలిపివేయాలి

### ఆదివాసి ప్రజా సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రావణాసురుడి దిష్టిబొమ్మను దహనం చేయడం నిలిపివేయాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తుంది ఆదివాసి గోండు సమాజంలో కొన్ని రాజ్యాలను పాలించిన ఆదివాసులను ఆదివాసి వీరులను రావణాసురుడు గోండు రాజులను రాక్షసులుగా చిత్రీకరించడం చాలా బాధాకరంగా ఉందని ఆదివాసి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రావణాసురుడు తమ దృష్టిలో రాక్షసుడు కాదని, గొప్ప రాజు, వీరుడు, మా ఆదివాసి పూర్వీకుడని మిము విశ్వసిస్తున్నాం. ఒక సమాజం ఆరాధించే వ్యక్తిని మరో సమాజం దుష్టుడిగా భావించే ఇతిహాస కథనాలు ఉన్నప్పుడు, భిన్నమైన సాంస్కృతిక విశ్వాసాలను గౌరవించాలని కోరుతు మంగళవారం దసరా పండుగ సందర్భంగా మంగపేట మండలంలో రావణ దహనానికి వ్యతిరేకంగా జరగబోయే నిరసన కార్యక్రమానికి మండలంలోని ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు ఎట్టి సారయ్య, దొర తాటి నాగరాజు, తోలేం సుధాకర్, తోలేం రామకృష్ణ, కొమరం రవి, కోరెం మొగిలి, జిగట శ్రీను, సోలం సాయిబాబు, పాయం వికాస్, గుమ్మడి సారయ్య, చందా రమేష్, తోలేం వెంకన్న, ఈసం కృష్ణ, అన్నెబోయిన నరేందర్, సున్నం మధు, పూనెం నరసయ్య పాల్గొన్నారు.

## జనగామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



**ప్రజాపక్షం /జనగామ :** జనగామ జిల్లా ప్రజలకు పలువురు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు వేరువేరుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు దసరా పండగను ఎంతో సంతోషంగా చేసుకోవాలని, జమ్మి పూజలు చేయడంతో పాటు కుటుంబీకులు అంతా సంతోషంగా జరుపుకోవాలన్నారు. విజయ దశిమి అందరికి విజయాలు ప్రజాదించాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండడంతో పాటు జనగామ ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలన్నారు.

## ఆసరా కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి




**ప్రజాపక్షం /జనగామ :** ఆసరా కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కమిటి సమావేశంలో సిపిఎం కార్యాలయంలో కళ్యాణం లింగం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా అనేక మంది ఆసరా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం కొత్తగా పింఛన్లు ఇస్తామని ప్రకటన చేసిందని ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 15 వరకు నెల రోజుల పాటు ధరఖాస్తులు స్వీకరించారన్నారు. 57 ఏళ్లు నిండినా పింఛన్లు రాకపోవడంతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పింఛన్లు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బూడిద గోపి, ఆజారుద్దీన్, బాల్న వెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత, కళ్యాణి, పగిడిపల్లి బాలమణి, బొట్ల శ్రావన్, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమడూరులో దుర్గామాత వద్ద మహా అన్నదానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పెద్దమడూరులో శ్రీదుర్గా మాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి హోమం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, లోక కళ్యాణం, విశ్వశాంతి కోసం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మి, ప్రసన్న రాజశేఖర్ గౌడ్, అఖిల రాజు, సంపత్, సందీప్, రమేష్, రాజు, అరవింద్, అభినవ్, రాజేష్, రాజేష్ కావ్య, రిషిక, కళ్యాణి, దీపిక, భవాని భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు, భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## చండీ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్న డిసిపి రాజమహేంద్ర నాయక్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** శ్రీఉప్పలమ్మ దేవీ ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి దుర్గాభవాని శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం చండీ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ (ఐపీఎస్) హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పవన్ శర్మ, శ్రీ ఉప్పలమ్మ దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడంతో, మాజీ ఎంపీటీసీ పొట్టోల్ల లతా వెంకటేష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని పలువురు అధికారులతో మాట్లాడారు. ఆమె నిరంతర కృషి ఫలితంగా శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు కేటాయించినట్లు సమాచారం అందింది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం శ్రీనివాస్‌కు ఫోన్ చేసి ఇల్లు మంజూరైన విషయాన్ని తెలియజేశారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేసిన మాజీ ఎంపిటిసి పొట్టల లతా వెంకటేష్ గౌడ్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం వద్ద కుంకుమార్చన



**ప్రజాపక్షం/రేగోడు:** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా రేగోడు దుర్గమ్మ ఆలయం వద్ద ప్రతిష్టించిన అమ్మవారి ఆలయంలో సోమవారం మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. 9వ రోజు మహిసాస్వర వర్ధినిగా దుర్గామాత దర్శనమిచ్చారు రేగోడు బిసి హాస్టల్ వద్ద ప్రతిష్టించిన దుర్గమ్మ దేవికి బోనాలు తీశారు. పోతురాజుల నృత్యాలు బ్యాండ్ మేరాలతో మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### శేరీ సుభాష్ రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, రైతులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రజల మధ్య ఐక్యత పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు.

# ‘దసరా’ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/మెదక్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా ప్రజలకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు దసరా పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు కలగాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను మరింత పెంపొందించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో ఏడుపాయల దుర్గమ్మ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల క్షేత్రంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నవరాత్రులలో 9వ రోజు మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం నుండి ప్రముఖులు అధికారులు నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి దంపతులు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చనలో పాల్గొన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**ఘనంగా మహా చండీ హోమం**

ఏడుపాయల్లో గోకుల్ మండపంలో దేవి శరన్నవరాత్రులు వైభవపే తంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిదవ రోజున మహా చండీ హోమం నిర్వహించారు. వేద పండితుల శంకర్ శర్మ, రాకేష్ శర్మ, మురళీ శర్మ ల వేద మంత్రాల మధ్య మహా చండీ హోమం జరిగింది. ఆలయ ఈవో వీరేశం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న పీఠాధిపతి మాధవానంద స్వామి**

రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అమ్మవారి ఆలయ క్షేత్రానికి చేరుకోగానే ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారు అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గోకుల్ షెడ్ లో శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న మండపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి, సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, సాయి బాబా, నరేష్, మహేష్, యాదగిరి, దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగ పూరి గుడిసెలు ఉన్న లబ్ధిదారులకు 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచి సుశీల మాట్లాడుతూ మంజూరి అయిన వారు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మండల ఇంచార్జి ఎంపిడిఓ ముజాహిద్ తెలిపారు. గుగ్లోత్ సరోజ లబ్ధిదారు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, మార్కింగ్ ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ముజాహిద్, సర్పంచ్ అంతంపల్లి సుశీల, గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మాజీ ఎంపిటిసి గుగ్లోత్ రవి, వార్డు మెంబర్స్ లక్ష్మ ణ్, కనకవ్వ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాత్లోత్ బాబు, దేవేందర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/నిజాంపేట:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. మాజీ ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్, ఉపసర్పంచ్ బాబు,మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అ జీజ్, నాయకులు కిష్టారెడ్డి, వెంకటస్వామిగౌడ్, స్వామిగౌడ్, రంజిత్‌గౌడ్, నాయిని లక్ష్మ ణ్, మహేష్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదేవి త్రిరాత్రి మహోత్సవాలు

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి త్రిరాత్రి మహోత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి గర్భాలయంలో రుద్రాభిషేకం, క్షేత్రపాలక భైరవ ఆరాధన, మహాగణపతి, శ్రీగౌరీ, దీప పూజలతో పాటు జగద్గురు పంచాచార్య, బ్రహ్మాది పంచపాలికా దేవతలు, ఆదిత్యాది నవగ్రహాలు, అష్టదిక్పాలకుల ఆరాధనలు నిర్వహించారు. మహార్ణవమి సందర్భంగా అమ్మవారిని శ్రీ మహాకాళి రూపంలో అలంకరించి చతుఃషష్టి ఉపచార మహాపూజ, ఖడ్గమాలార్చన నిర్వహించారు. అనంతరం మహాగణపతి హోమం, చండీ మహాహోమం, మూలమంత్ర హోమం, జయాది హోమం, దీపాలక బలి, క్షేత్రపాలక బలి, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యజ్ఞేశ్వర స్వరూపిణి శ్రీ చండికా పరమేశ్వరికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమతో పాటు విశేష సుగంధ ద్రవ్యాలను సమర్పించి మహా మంగళహారతి, మహామంత్రపుష్పం సమర్పించారు. సాయంత్రం పునః మండపారాధన, శ్రీదేవి చతుఃషష్టి ఉపచార మహాపూజ, కుమారి పూజ, సుహాసిని పూజలను నిర్వహించి అమ్మవారికి నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు. మహోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లపై విచారణ జరపాలి



**ప్రజాపక్షం/రేగోడు:** ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు కాకుండా పార్టీ కార్యకర్తలకు మంజూరు చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్ అన్నారు. సోమవారం మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు ఉన్న వారికి మంజూరు చేశారని మండల స్థాయి అధికారులు అధికార పార్టీకి ఓత్తసు పలుకుతున్నారని అన్నారు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా స్థాయి అధికారులు విచారణ జరపాలని నిబంధనలకు విరుద్ధంగా చేసి మంజూరు చేశారని ఆరోపించారు ఇందిరమ్మ ఇండ్లపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో రేగోడు పట్టణ పార్టీ అధ్యక్షుడు రాయచోటి సుభాష్ మర్పల్లి మాజీ సర్పంచ్ సిద్ధారెడ్డిలు ఉన్నారు

## నవరాత్రి ఉత్సవాలకు రూ. 39 వేల విరాళం



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు నిర్వహణ కోసం తనవంతు సహకారంగా పిల్లుట్ల గ్రామానికి బొమ్మిరాల శంకర్ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా రథసారది రూ. 39,001 వేల రూపాయల విరాళాన్ని సోమవారం నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్ దుర్గాభవాని ఉత్సవ కమిటి నిర్వాహకులు హంసాన్‌పల్లి దినేష్‌రెడ్డి, పెద్దపులి సతీష్, గుల్లయ్యగారి వేణు, గుల్లయ్యగారి శ్రీను కమ్మరి రాజు, కమ్మరి మహేశ్, మస్కురి కన్నయ్య,దాసరి కృష్ణ, భవానిమాత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అత్యధిక సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం

### మాజీ కోఆప్షన్ చోటు మియా



**ప్రజాపక్షం/రేగోడు:** ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షే మ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులకే కాంగ్రెస్ ప్ర భుత్వం మంజూరు చేస్తుందని రేగోడు మండల మాజీ కో ఆప్షన్ చోటు మియా అన్నారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు పథకా లు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకే అధికారు లు మంజూరు చేస్తున్నారని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లలో అధికారులు విచారణ చేపట్టి ఇల్లు లేని వారికే మంజూరు చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు .

## దుర్గామాతను దర్శించుకున్న ముస్లీం సోదరుడు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని భక్తిని చాటే ఘటన మండలంలోని పిల్లుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. భవాని ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ముస్లీం సోదరుడు మహ్మద్ అజిజ్ బాయ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. చేతులు జోడించి అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నమస్కరిస్తూ ఆయన దర్శనం చేసుకోవడం అక్కడ ఉన్న భక్తులను ఆకట్టుకుంది. మతాలు వేరైనా మనమంతా ఒక్కటే అనే సందేహాన్ని ఈ ఘటన ద్వారా చాటుతుందని భక్తులు పేర్కొన్నారు.